# నిజామాబాద్-కామారెడ్డి



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com



శనివారం 20 ఏప్రిల్ 2024 02 పేజీలు


## నేత్రపర్వంగా వనదుర్గ పెద్దమ్మ పెద్ద రాజుల కళ్యాణ మహోత్సవం

**బిక్కనూర్ ఏప్రిల్ 19 సూర్య మేజర్ న్యూస్:**

మండల కేంద్రంలోని పెద్దమ్మ ఆలయ 25వ వార్షికోత్సవాలలో భాగంగా శుక్రవారం పెద్దమ్మ పెద్దది రాజుల కళ్యాణ మహోత్సవం నేత్రపర్వంగా కొనసాగింది. ఈ సందర్భంగా ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చి ఆలయ ఆవరణలో కళ్యాణ మహోత్సవాన్ని వేద పండితుల మధ్య ఘనంగా నిర్వహించారు.



అంతకుముందు గణపతి పూజ, అమ్మవార్లకు పూజల అనంతరం కళ్యాణాన్ని నిర్వహించారు. ముదిరాజ్ సంఘ అధ్యక్షుడు బండి రాములు- చంద్రకళ దంపతులు కళ్యాణం లో పాల్గొన్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ ప్రతినిధులు గంగల భూమయ్య, తునికి వేణు, నందు రమేష్, గజ్జల బిక్షపతి, బోండ్ల రామచంద్రం, పసుల రమేష్, పెద్ద ఎత్తున ముదిరాజ్ సంఘ సభ్యులు, యూత్ సభ్యులు, మహిళలు, వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భవానిపేటలో రసవత్తరంగా సాగిన కుస్తీ పోటీలు

### - కుస్తీ విజేత నాందేడ్

**లింగంపేట్ 19 సూర్య మేజర్ న్యూస్**

లింగంపేట్ మండలంలోని భవానిపేట్ గ్రామంలో శ్రీరామ నవమిని పురస్కరించు శుక్రవారం కుస్తీ పోటీలు నిర్వహించినట్లు గ్రామస్తులు తెలిపారు. ప్రతి ఏటా శ్రీరామనవమికి రథోత్సవం,కుస్తీ పోటీలు నిర్వహిస్తారు.చివరి రోజైన శుక్రవారం కుస్తీ పోటీలు నిర్వహించగా కుస్తీ పోటీల్లో నాందేడ్ కు చెందిన సంజయ్ కు ప్రథమ బహుమతి మూడు తులాల వెండి కడియం,మహారాష్ట్ర ఉమ్రికి చెందిన రాందాస్ కు ద్వితీయ బహుమతి 2 వేల



రూపాయల ప్రైజ్ మనీ గెలుపొందారు.ఈ కుస్తీ పోటీలు రసవత్తరంగా కొనసాగాయి.కుస్తీ వీరులకు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు బహుమతులు అందజేశారు.కుస్తీ పోటీల్లో మహారాష్ట్ర,నాందేడ్, దెగ్లూరు,వివిధ మండలాల మల్ల యోధులు కుస్తీ పోటీలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,యువకులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హోమ్ ఓటింగ్ పై ప్రజలకు అవగాహన కల్పించాలి .... జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**కామారెడ్డి బ్యూరో, ఏప్రిల్ 19 సూర్య మేజర్ న్యూస్**

హోమ్ ఓటింగ్ నిర్వహణపై పోలింగ్ అధికారులకు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు .శుక్రవారం జిల్లా కలెక్టర్ ప్రధాన సమావేశ మందిరంలో హోమ్ ఓటింగ్ పై పోలింగ్ బృందాలు మైక్రో అబ్జర్వర్లకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, భారత ఎన్నికల కమిషన్ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని 80 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు మరియు దివ్యాంగులకు అత్యవసర పౌర సేవలలో నిమగ్నమైన వారికి కల్పించిందని అన్నారు. సాధారణ పోలింగ్ తేదీకి ముందుగానే ఈ ప్రక్రియ పూర్తవుతుందని ఆయన తెలిపారు. ఫారం 12 ద్వారా పోస్టల్ బ్యాలెట్కు దరఖాస్తు చేసుకున్న ఓటర్లు తప్పనిసరిగా బ్యాలెట్ ద్వారానే ఓటు హక్కు వినియోగించుకోవాలని ఓటర్ జాబితాలో వారి పేరును రెడ్ పెన్తో మార్పు చేయబడుతుందని పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు వేయడానికి అవకాశం ఉండదని స్పష్టం చేశారు. పోస్టల్ బ్యాలెట్ లో పోటీ చేసే అభ్యర్థి పేరు ఏ పార్టీకి చెందినవారు అని మాత్రమే ఉంటుందని పార్టీ గుర్తు ఉందని ఎంచుకున్న అభ్యర్థికి ఎదురుగా రైతు టిక్ మార్క్ చేయవలసి ఉంటుందని అన్నారు. ఫారం 13ఏ ఎలెక్టర్ సూచనలపై అవగాహన కలిగించారు ఏజెంట్లతో కలిసి ఓటరు గృహాలకు వెళ్లి పాలదర్శకంగా ఓటింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆ సమయంలో ఓటరు




అందుబాటులో లేకపోతే మరోసారి సందర్శించాలని సెక్టార్ అధికారులు పర్యవేక్షించాలన్నారు .గత శాసనసభ ఎన్నికలలో సుమారు 500 మందికి పైగా ఈ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకున్నారని ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అధికారులు సమర్థవంతంగా విధులు నిర్వహించారని ఈ దఫా పార్లమెంటు ఎన్నికలలో కూడా ఇలాంటి తప్పిదాలకు అవకాశం ఇవ్వకుండా పూర్తి విశ్వాసంతో ఎన్నికల సంఘం నిబంధనలు మార్గదర్శకాలు మేరకే హోం బోటింగ్ ప్రక్రియ విజయవంతం చేయాలని ఆయన అన్నారు ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కార దిశగా కృషి చేయాలని కలెక్టర్ కోరారు .ఈ కార్యక్రమంలో డిపిఓ శ్రీనివాస్, డిఆర్డిఓ ఏపీ డి మురళీకృష్ణ, డీఈఓ రాజు, మత్స్యశాఖ ఏడి వరదారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మకు పట్టు వస్త్రాలు సమర్పించిన ప్రభుత్వ సలహాదారుడు

**భిక్కనూర్,ఏప్రిల్ 19 సూర్య మేజర్ న్యూస్:**

మండల కేంద్రంలో ఉన్న శ్రీ వనదుర్గా పెద్దమ్మ ఆలయ 25వ వార్షికోత్సంలో భాగంగా శుక్రవారం పెద్దమ్మ - పెద్దిరాజుల కళ్యాణ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ హాజరై అమ్మవారికి పట్టు వస్త్రాలు తలంబ్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి దయతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు ఆయన చెప్పారు.. ఈ సందర్భంగా ఆయనకు కర్నాల పాండి యువత ఆయనకు శాలువాతో ఘనంగా సత్కరించారు.. ఈ కార్యక్రమంలో కర్నాల గల్లి యువత కర్నాల శ్రీను, వినయ్, సంతోష్,రాజు, ప్రవీణ్,బాలకృష్ణ,నరేష్, సంజీవ్,గణేష్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ ఇలియాస్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బల్యాల సుదర్శన్, పార్టీ సీనియర్ నాయకుడు గజ్జె సురేష్, తదితరులు పాల్గొన్నారు.



## ఈ నెల 30 వరకు ఐదు శాతం రాయితీతో పన్నులు చెల్లించి పురపాలక అభివృద్ధి కి సహకరించండి..!

### - స్పెషల్ డ్రైవ్ లో పురపాలక కమిషనర్ శ్రీహరి రాజు

**ఎల్లారెడ్డి పేట,19 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**

పురపాలక పరిధిలోని ఆయా ఇంటి యజమానులు ఇంటి పన్నులు 5 శాతం రెబెట్ (రాయితీ)తో చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి పాటుపడాలని ఆయన తెలిపారు శుక్రవారం ఎల్లారెడ్డి పురపాలక కమిషనర్ శ్రీహరి రాజును శుక్ర వారం మేజర్ న్యూస్ చరవాణిలో సంప్రదించగా ఆయన మాట్లాడారు పురపాలక పరిధిలోని ఇంటి యజమానుల వద్దకు పురపాలక సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ ఆస్తి పన్ను ఇంటి పన్ను ఈనెల ఏప్రిల్ 30 లోపల పురపాలక పరిధిలో నీ ఆయా యజమానులు కడితే 5 శాతం తగ్గుతుందని ఆయన అన్నారు నిర్ణీత గడువు లోపల కట్టి కూడా లబ్ధి పొందాలని పురపాలక అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు ఎల్లారెడ్డి పురపాలక పరిధిలోని వీధుల్లో పురపాలక కమిషనర్ శ్రీహరి రాజుతో పాటు సిబ్బంది తిరుగుతూ యజమానులకు తెలియజేస్తూ పురపాలక అభివృద్ధికి అందరు పాటుపడాలని తెలిపారు పురపాలక సిబ్బంది తో పురపాలక కమిషనర్ శ్రీహరి రాజు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు గురువారం సాయంత్రం వరకు 16 లక్షల రూపాయలు వసూలు అయినట్లు తెలిపారు ఐదు శాతం డిబేట్ (రాయితీ)అని చెప్పగానే ఆయా ఇంటి యజమానులు ఆనందం వ్యక్తం చేస్తూ చెల్లించడానికి ముందుకు వస్తున్నట్లు తెలిపారు 2024బి 25 ఈ ఆర్థిక సంవత్సరానికి వందకు ఐదు రూపాయల చొప్పున రిబెట్టు (రాయితీ)తో ఈనెల 30 లోగా చెల్లించాలని తెలియజేశారు ఈ అవకాశాన్ని పురపాలక పరిధిలోని ఇంటి యజమానులు వినియోగించుకోని పురపాలక అభివృద్ధికి సహకరించాలని కోరారు.



## తాడ్వాయి మండల కేంద్రంలో హస్తం గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటి కి ప్రచారం

**తడ్వాయి 19 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**



జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ షెట్కర్ కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న సందర్భంగా తాడ్వాయి మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మెట్టు రామచంద్రం కార్యకర్తలతో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మన జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ షెట్కార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన అన్నారు. తాడువాయి మండల కేంద్రంలో కార్యకర్తలను వెంటబెట్టుకుని ఇంటింటి ప్రచారం చేస్తూ మాట్లాడారు ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల పేదలకు అండగా ఉంటుందని తెలుపుతూ గృహిణులకు, వృద్ధులకు తమ పార్టీ చేస్తున్న అభివృద్ధి గురించి పూర్తి అవగాహన కల్పిస్తూ ప్రచారం చేస్తున్నమని అన్నారు .కేంద్రంలో తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని అన్నారు. రేపటినుండి ప్రచారం మరింత వేగవంతం చేస్తామని అన్నారు. అలాగే ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు సహకారంతో గ్రామంలో ఉన్న సమస్యలను తొలగించేలా కృషి చేస్తామంటూ ఓటర్లతో చర్చిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జి రమేష్ ,ఈ నరసింహులు ,ఎం రాజు కే రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రచారంలో భాగంగా ముస్లిం సోదరులను కలిసిన నాయకులు



**ఎల్లారెడ్డి రూరల్ 19 ఏప్రిల్,సూర్య మేజర్ న్యూస్**

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం నాడు ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోని 6వ వార్డులో ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో భాగంగా ఉస్మానియా మసీద్ దగ్గర ప్రార్థనలు ముగించుకొని వెళ్తున్న పలువురు ముస్లిం సోదరులను కలిసి కాంగ్రెస్ పార్టీ పేద, బడుగుబలహీన, బహుజన ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తుందని,దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పరిపాలనతోనే సాధ్యమవుతుందని తెలిపారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిన్న లక్ష్మణ్ మాజీ జెడ్పిటిసి గయాజుద్దీన్ ఖాద్రి మహమ్మద్ రఫీ తబ్రీజ్ మోహిత్మా తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన తిప్పాపూర్ బిఆర్ఎస్ నాయకులు

**బిక్కనూర్ ఏప్రిల్ 19 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని తిప్పాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీని వదిలి బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారందరూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి తిరిగి సొంతగూటికి రావడం అభినందనీయమన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ కుమార్ షెట్కర్ ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని పార్టీ నాయకులకు సూచించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో విజయ, కొండ మైసయ్య, పెద్ద గౌడ్ స్వామి, బాలా గౌడ్, వెంకట్ స్వామి, రవీందర్ గౌడ్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కుంట లింగారెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు ధర్మయ్య నాయకులు ఉన్నారు.

## బిసి కుల సంఘాల రాష్ట్ర సదస్సుకు తరలిన జిల్లా అధ్యక్షుడు చింతల శంకర్

**కామారెడ్డి అర్బన్,19 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**



హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జాతీయ బిసి సంక్షేమ కుల సంఘాల సదస్సుకు కామారెడ్డి జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చింతల శంకర్ నేత ఆధ్వర్యంలో బీసీ కుల సంఘాల ముఖ్య నాయకులతో సదస్సుకు శుక్రవారం తరలివెళ్లినట్లు తెలిపారు. హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అణగారిన బీసీ కుల సంఘాల సదస్సుకు రాజ్యసభ సభ్యుడు బీసీ కులాల ఆరాధ్య నాయకుడు ఆర్ కృష్ణయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ బీసీ కుల సంఘాలు మరియు ఉద్యోగ సంఘాల ముఖ్య నాయకులు హాజరైనందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ జనగణనలో కుల గణన చేయాలి పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టాలి కేంద్రంలో 16 లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని ఆయన డిమాండ్ కేంద్రంలో బీసీల మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కోరారు. బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లు కల్పించాలని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా బీసీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ కల్పించాలని కోరారు బీసీ కుల సంఘాల మరియు ఉద్యోగ సంఘాల ముఖ్య నాయకులకుసదస్సు ను విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల ఉద్యోగ సంఘాల నాయకులు కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు చింతల శంకర్ నేత మరియు జాతీయ బీసీ మహిళ జిల్లా అధ్యక్షురాలు మంజులతో పాటు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## బహుజన పరివర్తన ర్యాలీని విజయవంతం చేయాలి

### - కరపత్రాలను విడుదల చేసిన బహుజన నాయకులు

**ఎల్లారెడ్డి రూరల్ 19 ఏప్రిల్ సూర్యన్యూస్**

మహనీయుల జయంతి ఉత్సవాల వేడుకలలో భాగంగా నిర్వహిస్తున్న బహుజన పరివర్తన ర్యాలీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం నాడు ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో బహుజన నాయకులు కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్ మాసంలో బాబు జగ్జీవన్ రావ్,మహాత్మ జ్యోతిరావు పూలే, అంబేద్కర్,సామ్రాట్ అశోక మహారాజ్ జయంతి వేడుకలను ఉత్సవాలుగా జరుపుకున్నామని, అదే క్రమంలో ఏప్రిల్ 20 శనివారం నాడు కామారెడ్డి జిల్లా కేంద్రంలో సాయంత్రం 4 గంటలకు వీక్లీ మార్కెట్ నుండి మున్సిపల్ మున్సిపల్ ఆఫీస్ దగ్గర విగ్రహం వరకు బహుజన పరివర్తన ర్యాలీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుటకు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. బహుజన,ఉపాధ్యాయ,ఉద్యోగ,విద్యార్థి సంఘాల నాయకులు, జిల్లాలోని వివిధ గ్రామాల,మండలాల పూలే,అంబేడ్కర్ వాదులు కుటుంబ సమేతంగా విచ్చేసి ర్యాలీని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన నాయకులు నాయకులు చర్ల సాయిలు,సురేందర్, సాయిబాబు,నరేష్, పోచయ్య,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి తీర్థం పుచ్చుకున్న కాంగ్రెస్ బి ఆర్ ఎస్ కార్యకర్తలు -పార్టీలో చేరిన వారికి కాషాయం కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించిన బీబీ పాటిల్



**కామారెడ్డి రూరల్,19 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో శుక్రవారం జైరాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బీబీ పాటిల్ సుడిగాలి పర్యటన చేశారు. వివిధ మండలాలకు చెందిన కాంగ్రెస్ ,బిఆర్ఎస్‌కు చెందిన నాయకులు బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జహీరాబాద్ బిజెపి అభ్యర్థి బీబీ పటేల్ వారికి కాషాయ కండువాలు కప్పి సాధారణంగా బిజెపి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం జయ రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బివి పటేల్ మాట్లాడుతూ భవిష్యత్తులో కామారెడ్డి జిల్లా అభివృద్ధి జరగాలంటే కేవలం బిజెపి పార్టీతోనే సాధ్యమని ఆయన అన్నారు. రాబోయేది కేంద్రంలో బిజెపి పార్టీ యేనని బిజెపి అభ్యర్థిగా నేను గెలిస్తే కామారెడ్డి అభివృద్ధికి సహకరిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పొతంగల్ కిషన్ రావు తానాజీ రావు ,సుధాకర్ రావు, సీనియర్ నాయకుడు రామకృష్ణ ,రమేష్ గుప్తా తో పాటు, బీజేపీ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అల్మాజిపూర్ గ్రామంలో ఘనంగా బోనాల ఉత్సవాలు



**ఎల్లారెడ్డి రూరల్ 19 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**

ఎల్లారెడ్డి మండల పరిధిలోని అల్మాజిపూర్ గ్రామంలోని పోచమ్మ ఆలయం వద్ద శుక్రవారం నాడు బోనాల ప్రదర్శన నిర్వహించి సాంప్రదాయ బద్ధంగా పూజలు చేశారు. బోనాల ప్రదర్శన సందర్భంగా ఉదయం నుంచి రాత్రి వరకు గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఉదయమే మహిళలు నూతన వస్త్రాలు ధరించి పోచమ్మకు ప్రత్యేక పూజలు జరిపారు. సాయంత్రం ప్రతి ఇంటి నుంచి బోనం నెత్తిమీద పెట్టుకుని మహిళలు ఊరేగింపుగా గ్రామ ప్రధాన రహదారి చేరుకున్నారు. గ్రామ పెద్దలైన సుభాష్ రెడ్డి వనిత దంపతుల ఇంటి నుంచి సంప్రదాయబద్ధంగా బోనాల ఊరేగింపును గ్రామస్తులు ప్రారంభించారు. గ్రామంలోని ప్రధాన వీధి గుండా పోచమాలయం వద్దకు చేరుకుని అమ్మవారికి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. బోనాల పండుగ నిర్వాణ కోసం ఇతర ప్రాంతాల్లో పట్టణాల్లో ఉన్న గ్రామస్తులంతా గ్రామానికి చేరుకొని బోనాల పండుగలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మహిళలు, భక్తులు ఇతర గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నుండి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సస్పెండ్

**బిక్కనూర్ ఏప్రిల్ 19 సూర్య మేజర్ న్యూస్:**

బిఆర్ఎస్ పార్టీ నుండి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాణాల అమృత రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్లు, మండలంలోని రామేశ్వర్ పల్లి సింగిల్ విండో సొసైటీ చైర్మన్ నాగర్తి భూమి రెడ్డి తెలిపారు. శు క్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత కొంతకాలంగా పార్టీ వ్యతిరేక పనులకు పాల్పడుతుండడంతో, మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ దృష్టికి విషయాన్ని తీసుకెళ్లినట్లు, ఆయన ఆదేశాల మేరకు పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామం మాజీ సర్పంచ్ పోతిరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు అనంత్ గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు పైతరి స్వామి, జిల్లాల రవీందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.